క్లుప్తంగా

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరి టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 20 నుంచి సమ్మెకు వెళ్తామని గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జేఏసీ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరాచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, భిక్షం, యాదగిరి, సలీం, యాదయ్య, స్వామి, కిష్టయ్య, ఐలయ్య, సాయిలు, ఎలమ్మ ఉన్నారు.

కొనుగోళ్లు పూర్తిచేయాలని..

భువనగిరిటౌన్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండమడుగు రాజు, బండారు రవివర్ధన్, బొల్లేపల్లి అనిల్ కుమార్,సంతోష, మహేష్, అన్నంపట్ల బాలస్వామి, కనకుంట్ల పాండు, బండారు జహంగీర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న రైతు సేవా సహకార సంఘం నిర్వాకులు తమ ధాన్యం కొనుగోలు చేయకుండా పక్షపాతం వహిస్తున్నారని రైతులు వల్లందాసు వెంకటయ్య, ఆవుల వెంకన్న, వంగూరి అశోక్, ముక్కెర్ల నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ నెల రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చిన కొనుగోలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా తమ ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.

వాటర్ క్యాన్ల పంపిణీ



వాటర్ క్యాన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గుండాల: మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో సోమవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు వాటర్‌క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు కొర్న నరేష్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, స్థానిక నాయకులు ఆంజనేయులు, రవికుమార్, ముత్తయ్య, మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన చెందిన సుదగాని పరుశరాములుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 17,500 చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేషం, భిక్షపతి, సువర్ణ, నర్సింహులు యాదగిరి, బాబు, సోములు, చంద్రయ్య, సిద్దులు, శ్రీను, కృష్ణ, బాలయ్య, వెంకటేష్, మల్లయ్య, బీరయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాలల యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎలిజాల ప్రవీణ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాలల హక్కుల సాధన కోసం మాలల యుద్ధభేరి బహిరంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మాలలు అధిక హాజరు కావాలన్నారు.

విమలమ్మకు నివాళి

ఆత్మకూరు(ఎం): మండలం పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి మాతృమూర్తి విమలమ్మ (65) సోమవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనువాస్, వట్టిపెల్లి శ్రీనువాస్ గౌడ్, సర్పంచ్ పెసరు గిరిజాగోపాల్‌రెడ్డి, తుమ్మల మురళీధర్‌రెడ్డి, బొట్టు అబ్బయ్య, నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మన్నెం రమణారెడ్డికి..

వలిగొండ : మండలంలోని పులిగిల్ల మధిర గోలిగూడెం గ్రామానికి చెందిన మన్నెం రమణారెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. రమణారెడ్డి మృతదేహాన్ని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, బెలిద నాగేశ్వర్, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, పాశం సతి రెడ్డి, పల్లెర్ల సుధాకర్, బతిని సహదేవ పాల్గొన్నారు.

గ్రామ దేవతల పండుగలకు విరాళం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవతల పండుగలకు సోమవారం రాజీవ్‌స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం, బోయ రామచంద్రం, నల్ల నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, దయాకర్‌రెడ్డి, యాదయ్య, వెంకటేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లారీలు రావు.. బస్తాలు కదలవు

- వానాకాలం సీజన్ ప్రారంభమైనా పూర్తికాని ధాన్యం కొనుగోళ్లు
- వేధిస్తున్న లారీల కొరత
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం
- వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

ఆలేరురూరల్ : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ మండలంలో ఇప్పటికీ ధాన్యం సేకరణ పూర్తికాకపోవడం గమనార్హం. ఇప్పటికే అకాల వర్షాలతో రైతులు నష్టపోగా.. తొలకరి వర్షాలతో మరింత నష్టపోయే ప్రమాదం ఉంది. ఆలస్యపు కాంటాలకు తోడు కాంట్రాక్టర్లు లారీలు సమకూర్చకపోవడంతో కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయి. దీంతో కాంటాలు పూర్తయిన తర్వాత వారం, పది రోజులకు కూడా సెంటర్ల నుంచి ధాన్యం బయటికి వెళ్లడం లేదు. అతికష్టం మీద లారీలు వచ్చినా మిల్లుల్లో సకాలంలో అన్‌లోడింగ్ చేయకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ధాన్యం కొనుగోలు చేయడం లేదని పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గొలనుకొండ కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన ధాన్యం బస్తాలు

ఎండకు ఎండి.. వానకు తడుస్తూ..

మండలంలోని గొలనుకొండ, కొలనుపాక, రాఘవాపురం, పటేల్‌గూడెం, టంగుటూరు కేంద్రాల్లో ధాన్యం ఎండకు ఎండి.. వర్షానికి తడుస్తున్నాయి. ఆలేరు మార్కెట్ యార్డులో పైసలిస్తేనే ధాన్యం బస్తాలు ఎగుమతి చేస్తామని లారీ డ్రైవర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురిస్తే మరింత నష్టపోయాల్సి వస్తదని ఆందోళన చెందుతున్నారు.

కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు

మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పది ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 1802 మంది రైతులు నుంచి 3,05,054 బస్తాలు కొనుగోలు చేశారు. 2,99,957 బస్తాలు మిల్లుకు పంపారు. కొలనుపాక, రాఘవాపురం, గొలనుకొండ, టంగుటూరు కొనుగోలు కేంద్రాల్లో 5097 బస్తాలు నిల్వ ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో ఇంకా 90కి పైగా ధాన్యం రాశులు కొనుగోలు చేయలేదు. కొనుగోలు కేంద్రాల్లోనే నెలల తరబడి ధాన్యం కొనుగోలు కాకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి తక్కువ ధరకే ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. క్వింటాలుకు రూ. 1400 నుంచి రూ. 1750 వరకు అమ్మి నష్టపోతున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా చర్య తీసుకోవాలని పలువురు వాపోతున్నారు.



కొలనుపాక గ్రామంలో నిల్వ ఉన్న ధాన్యం కుప్పలు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రామన్నపేట : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ. 60లక్షల ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, సీడీపీ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తున్న ధీశాలి కేసీఆర్ అని కొనియాడారు. పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు జరుగుతుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. గ్రామంలోని పురాతన ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 5లక్షల విరాళం ప్రకటించారు. సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ ఏనుగు పుష్పమ్మ, ఉప సర్పంచ్ భిక్షం, కొండూరు శంకర్, ఉమ, లక్ష్మణ్, పారిజాత, ఉపేందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లయ్య, కృష్ణమూర్తి, అక్బర్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధాహరణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో 111 అంశాలపై చర్చించి అందులో 109 అంశాలను పాలక వర్గం సభ్యులు తీర్మాణం చేశారు. సీసీ రోడ్డు, సీసీ డ్రెయినేజీతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేసేందుకు కౌన్సిల్ తీర్మాణం చేయడం జరిగిందని చైర్‌పర్సన్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి, మాలోతు సరోజ, అరుణ, బూడిద సురేందర్, నాగరాజు, సీస విజయలక్ష్మి, ముక్కెర్ల మల్లేష్, ఆవుల మమత, అనిల్, బబ్బూరి మౌనిక, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సయ్యద్ బాబా, మేనేజర్ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

గుండాల : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మహేష్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఐసీడీఎస్‌లో లబ్ధిదారులకు అందిస్తున్న వివరాలను నమోదు చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు సూచించిన పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. అంబాల గ్రామంలోని 72 సర్వే నంబర్‌లో ఉన్న రైతులకు రైతు బంధు రావడం లేదని తెలిపారు. రైతులు వ్యవసాయ కళ్లాలకు సంబంధించిన బిల్లులు ఇంకా రాలేదని మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దిన్ తెలిపారు. మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్ కోరారు. వంగాల గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని సర్పంచ్ పాల అబ్బులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతారంలో వాటర్ ట్యాంక్ కుమరమ్మతులు చేపట్టాలని ఎంపీటీసీ బొంగు శ్రీశైలం కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైద్యులు ప్రత్యూష, యాకు, హైమావతి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

తెలంగాణ ఉద్యమంలో పోలీసుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పోలీసుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 2కే రన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ రోల్‌మోడల్‌గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వై.మొగిలయ్య, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీఐ ఎస్.దేవేందర్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2కే రన్‌ను నిర్వహించారు. పట్టణంలోని వైకుంఠద్వారం నుంచి గండి చెరువు వరకు నిర్వహించిన 2కే రన్‌లో పోలీసులు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువకులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ సైదులు, ట్రాఫిక్ సీఐ శివశంకర్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, ఎస్సై చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, బీబీనగరం లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, సీస కృష్ణగౌడ్, పల్లెపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : 2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



యాదగిరిగుట్ట : 2కే రన్‌ను ప్రారంభిస్తున్న సీఐలు సైదయ్య, శివశంకర్‌గౌడ్

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

భువనగిరి : ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని భువనగిరి ఖిలా సమీపంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం శంకు స్థాపన చేశారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, ఆలయ పునర్నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు దొంత లక్ష్మణ్, చైర్మన్ తాడూరు చంద్రయ్య, నాయకులు ఇట్టబోయిన గోపాల్, తాడెం రాజశేఖర్, సభ్యులు మల్లికార్జునచారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు హేమలత జగన్, కృష్ణ, బీసుకుంట్ల సత్యనారాయణ, ఈఓ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

చౌటుప్పల్ : ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సత్వరమే స్పందించాలని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. ఎల్బీనగర్–మల్కాపురం హైవే విస్తరణంలో నష్టపోతున్న బాధితులకు పరిహారం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఎంపీపీ సూచించారు. రైతులందరికీ సకాలంలో రైతుబంధు నిధులు జమకాకపోవడానికి కారణాలు తెలపాలని జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి కోరారు. కొంత మంది పంచాయతీ కార్యదర్శులు సొంత పనులు విడిచి రాజకీయాలు చేస్తున్నారని.. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిలిండర్ల సరఫరా పేరిట రూ. 40–50లు వసూలు చేస్తున్నారని పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం ఆరోపించారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాల పేరిట తమపై అదనపు భారం మోపొద్దని ధర్మోజిగూడెం సర్పంచ్ చిన్నం లావణ్య కోరారు. విద్యుత్ సమస్యలపై సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పెద్దకొండూర్ సర్పంచ్ కాయితి రమేష్ ఆరోపించారు. మల్కాపురం గ్రామంలోని పలు కాలనీల్లోని ఇళ్లపై నుంచి వెళ్లిన 11కేవీ విద్యుత్ లైన్లు తొలగించాలని ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్ కోరారు. నిలిచిపోయిన గ్రామపంచాయితీ భవనాలకు నిధులు కేటాయించి పూర్తి చేయించాలని కాట్రేవు సర్పంచ్ బచ్చ రామకృష్ణ కోరారు. సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

రోడ్డు పనులు పూర్తి చేయాలి

తుర్కపల్లి: తుర్కపల్లి నుంచి యాదాద్రి వరకు కొనసాగుతున్న నాలుగులేన్ల రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ఒక వైపే పూర్తి చేసి మరో వైపు వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, చత్రు నాయక్, ఆకుల రమేష్, పడాల శ్రీనివాస్, ఆంజనేయులు, మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడాకారుడు గణేష్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : క్రీడాకారుడు మరికొండ గణేష్‌ను సోమవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, కై రంకొండ వెంకటేష్, కుక్కదువు సోమయ్య చల్లగురుగుల రఘుబాబు, తాడూరు చంద్రయ్య, తాడూరు నర్సింహ, గుర్రాల శ్రీనివాస్, వడిచర్ల కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ తిరుమలనాథస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం అరణి మథనం, అగ్ని ప్రతిష్ఠ, ఛాయ దివాసము. సాయంత్రం ఆలయ వాస్తు శాంతి, జలాదివాసము కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాలలో జరిగిన ప్రత్యేక పూజలలో దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆర్జేసీ, డిప్యూటీ కమీషనర్ రామకృష్ణారావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాస్ గౌడ్, బల్‌రాం గౌడ్,మల్లా గౌడ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, ప్రీతమ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రాం, ఈఓ నరేందర్, ఆలయ అర్చకులు లక్ష్మీనారసింహాచార్యులు, రంగారామాగౌడ్, రామచంద్రయ్య గుప్త, జమాల్, తిర్మణి నాగరాజు, శ్రీనివాస రావు, బొర్ర నర్సింహ,శెట్టి గౌడ్, సాయి గౌడ్ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

రాజాపేట : రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య అన్నారు. సోమవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం విత్తనాలను సరఫరా చేయలేదన్నారు. అనంతరం ఆర్ఐ సలీమ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు మామిడాల సోమయ్య, మామిడాల బాల మల్లేష్, నీలా అర్జున్, దొంతి బిక్షపతి, బరిగా రాములు, గడ్డం నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి



ఎస్ఐకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎంపీటీసీ ఎండీ రెహాన్, నాయకులు జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రంలు సోమవారం ఎస్ఐ ఎం.లక్ష్మయ్యకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా దోషులను గుర్తించాలన్నారు. వారివెంట గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, వైద్యం సాయి, అజార్, సాల్వేరు ప్రవీన్, ఉదయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



తుర్కపల్లి : పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ, ఎంపీటీసీ



రాజాపేట : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

తుర్కపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీటీసీ గిద్దె కరుణకర్ అన్నారు. సోమవారం మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, పాఠశాల చైర్మన్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లింగయ్య, శోభన్‌బాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

రాజాపేట : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్ భూపతి యాదగిరి అన్నారు. సోమవారం మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో జూకంటి ఐలయ్య, ఉపాధ్యాయులు కరుణ, రాజు, లక్ష్మిసామ్రాజ్యం , సుజాత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బడిబాట ర్యాలీ..

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, మల్లెమాల, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

మోత్కూరు: మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యార్థులకు అందజేయాల్సిన పాఠ్య పుస్తకాలను సోమవారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాచారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, హన్మంతు, రవీందర్‌రెడ్డి, సీఆర్‌పీలు యాదయ్య, వెంకటేషం, యాదగిరి, షాజహాన్ పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్‌లో గల మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న పార్ట్ టైం ఉపాధ్యాయుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 వరకు మోడల్ స్కూల్ రాంపూర్‌లో దరఖాస్తు పత్రాలను అందజేయాలన్నారు.

కుర్రారం వాగు పరిశీలన

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పరెడ్డి గోపాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ సుధాకర్ రెడ్డిలు వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుక తరలించిన డంప్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వృద్ధులకు చేతి కర్రలు అందజేత

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని వృద్ధులకు సోమవారం డాక్టర్ ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి, మమత, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, ఎంపీటీసీ మైలారం ఈదమ్మ,యాదయ్య, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, వార్డు సభ్యులు మైలారం నర్సింహ, తుడుం ఉపేంద్ర నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ



బియ్యం బ్యాగులు పంపిణీ చేస్తున్న రమనగోని శంకర్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన 150 మందికి సోమవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ 25కిలోల బియ్యం బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఉబ్బు వెంకటయ్య, భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, పిల్ల బుచ్చయ్య, రంగయ్య, కడారి అయిలయ్య, జంగయ్య, వెంకటేశం, పర్నె అంజిరెడ్డి, ఎర్ర గణేష్, కల్పన, బొడ్డు పద్మ, పిల్ల అంజమ్మ, అన్యాలపు నరేష్, ఎర్ర నర్సింహ కొండపురం దుర్గయ్య, గణేష్ తదితరులు ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం

చౌటుప్పల్ : చౌటుప్పల్ మినీగూడ్స్ సభ్యుడు బడే లింగస్వామి ఇటీవల మృతి చెందాడు. అసోసియేషన్ సభ్యులు రూ. 67,700లు సమకూర్చి లింగస్వామి కుమార్తె పేరిట బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సోమవారం దానికి సబంధించిన పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

వలిగొండ : మండలంలోని లింగరాజుపల్లికి చెందిన మునుకుంట్ల దుర్గమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమకూర్చిన రూ. 5 వేల ఆర్థికసాయాన్ని సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడిగ నర్సింహ, బొడిగె రాజు, మాజీ ఎంపీటీసీ మారమ్మ, సాయిలు, భాశయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, అశోక్, అరుణ్, సురేష్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పొన్నగాని బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, అనిల్, సమ్మయ్య, లింగయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామం నుంచి బాహుపేట, మర్రిగూడెం, చొల్లేరు గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో చిరిగె శ్రీనివాస్, సర్పంచ్‌లు బీరయ్య, నమిలె రాజ్యలక్ష్మి, ఉపసర్పంచ్ మహేందర్, మచ్చేందర్, వీరస్వామి, శ్రీనువాస్, శ్రీశైలం, నవీన్, రాజు, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఆలేరురూరల్ : మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మరజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్దులు, నాగరాజు, కుమారస్వామి, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షుడిగా పాండు

భూదాన్‌పోచంపల్లి : ముదిరాజ్ మహాసభ యువజన సంఘం మండల అధ్యక్షుడి గా దోతిగూడెం గ్రామానికి చెందిన చొప్పరి పాండును నియమిస్తూ సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.